12-6p6exHMNWJQE.qxd:12-6p6exHMNWJQE.qxd 12/06/24 11:41 PM Page 1



## ఆధార్ కెవైసి ధ్రువీకరణ ఉంటే

### చెక్ అవసరం లేదు: ఇపిఎఫ్ఒ

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈపీఎఫ్ క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికి ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) మార్గం సుగమమైంది. క్లెయిమ్‌తో పాటు చెక్, బ్యాంక్ పాస్‌పుస్తకం కాపీ ఇవ్వలేదంటూ క్లెయిమ్ తిరస్కరించకుండా చందాదారులకు వెసులుబాటు కల్పించింది. అయితే చందాదారుడి బ్యాంకు ఖాతా వివరాల కేవైసీ ఆమోదించినవారికే ఈ సదుపాయం లభిస్తుందని ఈపీఎఫ్‌లో తెలిపింది. చందాదారుడి ఖాతా వివరాలను బ్యాంకు, ఎన్‌పీసీఐ ఆధార్ కేవైసీ ద్వారా ధ్రువీకరణ పూర్తయిన క్లెయిమ్‌లకు చెక్, బ్యాంకు పాసుపుస్తకం జతచేయాల్సిన అవసరం లేదని వెల్లడించింది. ఆధార్ కేవైసీ పూర్తయిన చందాదారుల క్లెయిమ్‌లపై 'బ్యాంకు కేవైసీ ఆన్‌లైన్లో ధ్రువీకరణ పూర్తయింది. చెక్, పాస్ పుస్తకం జతచేయాల్సిన అవసరం లేదు' అంటూ క్లెయిమ్ దరఖాస్తులో నోట్ ఉంటుందని ఈపీఎఫ్‌లో తెలిపింది. ఈ సమాచారం ఆధారంగా ఉద్యోగులు క్లెయిమ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసింది.

## విత్తన దుకాణాల్లో తనిఖీలు!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 11, ప్రభాతవార్త :** గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలోని పలు విత్తన దుకాణాల్లో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. స్టాక్‌కు, రికార్డులకు వ్యత్యాసం ఉండటంతో 534 ప్రత్తి విత్తన ప్యాకెట్లకు స్టాఫ్ సేల్ నోటీస్ ఇచ్చారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదేశాల మేరకు గొల్లప్రోలు తాటిపర్తి గ్రామాలలోని విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు రిజిస్టర్లలో నమోదు చేసిన స్టాకుకు, షాప్‌లో ఉన్న సరుకుకు వ్యత్యాసం ఉండటంతో 4లక్షల 89వేల 108 రూపాయల విలువైన ప్రత్తి విత్తన ప్యాకెట్లకు సంబంధించి స్టాఫ్ సేల్ నిలిపివేస్తూ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ తనిఖీల్లో పెద్దాపురంలోని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బివిఎస్ హరి, జిబి కరుణాకర్, ఎం. వెంకటలక్ష్మి, మండల వ్యవసాయ శాఖ అధికారి కెవివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రానికి మళ్లీ 'చంద్రహాసం'

## ముఖ్యమంత్రి పీఠంపై నాలుగోసారి చంద్రబాబు

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయం ఓ సాగరమయితే.. అటుపోటులు సహజమే,అదిరించింది కదా అని అంబుదిని చూసి దడుసుకుంటే చిరు అలలసవ్వడికుడా భయాన్ని కలిగిస్తుంది.రాజకీయాలు వైకుంఠ పాళీలాంటి. ఎప్పుడు నిచ్చెన మెట్లు ఎక్కుతామో, ఎప్పుడు పాము కాట్లకు గురవుతామో తెలియదు.అంతా అయోమయమే, అగమ్య గోచరమే. నేటినుంచి చూసి రేపటిని ఊహించ లేము, వర్తమానం అనుకూలమ నుకుంటే భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుంది. రాజకీయాల్లో ఏటికి ఎదురీదటం అంత సుళువయిన విషయం కాదు.అందులోను ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎటునుంచి ఎటు అడుగులువేస్తున్నామో తెలియని అనుహ్య పరిస్థితులు తరచు తారసపడు తుంటాయి. వాటికన్నింటికి అతీతంగా ఆంధ్రప్రదేశ్ రాజ కీయాలకు అంతర్జాతీయస్థాయి గుర్తింపును తీసు కుని వచ్చిన దార్శినీకుడు నారా చంద్రబాబు నాయుడు. తెలుగుదేశం పార్టీ ఆయువు,ఆధారం చంద్రబాబే. ఆయన నిక్కచ్చితనం, నిర్భీతి, ప్రతికూలతలో అనుకూల తలను అన్వేషించి అందిపుచ్చుకోవటం బహుశా ప్రపంచ రాజకీయ చరిత్రలో చంద్రబాబుతోనే సాధ్యమయ్యింది. చంద్రబాబు రాజకీయ ప్రస్తానం అతిచిన్న వయస్సులోనే ఆరంభమయ్యింది. ఆయన నమ్మిన సిద్ధాంతాలను విడిచిపెట్టని వ్యక్తి.ఒక మార్గాన్ని ఎన్నుకుంటే ఆ దిశలో ఎన్ని అడ్డంకులు ఎదురయినా తట్టుకుని గమ్యాన్ని సాధించటం ఆయనకు మాత్రమే సాధ్యం.1978లో ఆయన కాంగ్రెస్‌శాసన సభ్యునిగా, అంజయ్య మంత్రి వర్గంలో మంత్రిగా, చలనచిత్ర అభివృద్ధిసంస్థ ఛైర్మన్‌గా బహుముఖ ప్రజ్ఞను కనబరిచారు. ఆయనలో రాజనీతజ్ఞత కన్నా ఎంత అణిచివేస్తే అంత ఎత్తుకు ఎదగాలనే లక్షణం అప్పటి మెగా స్టార్ నందమూరి తారక రామారావుకు ఆకట్టుకుంది..అంతే ఆయనకు అల్లుడిగా చంద్రబాబు అయ్యారు.ఆ తరువాత ఎన్టీఆర్ 60ఏళ్ళకు నటవిరమణచేసి రాజకీయాల్లోకి వస్తానన్నా,ఎన్టీఆర్ తన మిత్రుడు భవనం వెంకట్రామ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయి,ఓ కొత్తపార్టీ పెట్టే ముందు రిహార్శులు చేస్తున్నారన్న చంద్రబాబు పెద్దగా స్పందించలేదు.అప్పటికి ఆయన కాంగ్రెస్ వాది.ఇందిరా విధానాలను మెచ్చిన వాడేగాని నిలిచివున్నారు.అయితే రాజకీయాల్లో నూతన సంస్కరణల దిశగా సాగాలనే అభిప్రాయం అప్పటి నుంచి ఆయనవ్యక్తంచేస్తునే వచ్చారు. రాజకీయాల్లో విశ్వసనీయత. చతురత ప్రధానమన్న అభిప్రాయం ఆయనది. అందుకే ఆయన 1982 మార్చిలో తన మామ తెలుగుదేశం పార్టీని ఏర్పాటుచేసినా, అటుగా అడుగులు వేయలేదు. అలాగని ఆయనపై ఎదురుదాడి చేయలేదు. కాంగ్రెస్ విధానాలకు విసిగి జనం తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టినప్పుడు మాత్రమే ఆయన ఆలోచనల్లో పడ్డారు.ఆయనలో రాజనీతజ్ఞత. అన్నింటికి మించి నమ్మిన సిద్ధాంతాలకు అనుగుణంగా స్థిరంగా, ఆత్మస్థయిర్యంతో సమ్యసలను తట్టుకునే తత్వం గ్రహించిన రామారావు. పట్టుబట్టి ఆయననుపార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం ఇచ్చారు.అనేక సందర్భాల్లో చంద్రబాబు రాజనీతితో వేసిన అడుగులే ఎన్టీఆర్‌కు శ్రీరామరక్షగా పరిణ మించాయి. ఎన్టీఆర్ ఆగస్టు సంక్షోభం నుంచి సునాయాసంగా బయటపడి,తిరిగి ముఖ్యమంత్రి కావటంలో కీలక భూమికను చంద్రబాబు అనుసరించారు.1989లో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలయినప్పుడు పార్టీకి జవసత్వాలను కల్పించటంలో చంద్రబాబు నిర్వహించిన పాత్ర అనిర్వచనీయం.ఎవ్వరు అంగీకరించినా, అంగీకరించకున్నా నాటి ప్రతిపక్షనేతగా ఎన్టీఆర్ శాసనసభలోకి అడుగుపెట్టటానికి అంగీకరించని తరుణంలో చంద్రబాబు కదిపిన పావులు.. కాంగ్రెస్ పట్ల జనవ్యతిరేకతను కదిలించే స్థితిలో సాగాయి.ఎక్కడికక్కడ పార్టీని బలహీనపడకుండా ఆయన తన చతురతను ప్రదర్శించారు.అనంతర పరిణామాల్లో చంద్రబాబు పార్టీ అధినేత తన మామ ద్వితీయ కళత్రయంగా వీరగంధం లక్ష్మీపార్వతిని తెరమీదకు తీసుకుని వచ్చినప్పుడు ఉలిక్కి పడలేదు.ఆయనఎన్టీఆర్ పరిపాలన విధానానికి మచ్చ తెచ్చే పరిస్థితికి చిన్నత్త ఎదురయిన సందర్భంలో రాజకీయపరిధిలోనే ఆమె ప్రభావాన్ని తగ్గించి,ఎన్టీఆర్ స్థానే ముఖ్యమంత్రి అయ్యారు.ఈ పరిణామాన్ని ఆయన ప్రజామోదంగానే జరిపించారు.విపక్షాలు వెన్నుపోటు అన్న ప్రజలు చంద్రన్న మెచ్చారు.ఇది బహుశా ఆధునీక ప్రజాస్వామిక రాజకీయాల్లో ఎవ్వరి వలన కాదు.ముఖ్యమంత్రిగా 1995 నుంచి 1999వరకు,అక్కడి నుంచి 2004 వరకు ఆయన అనుసరించిన విధానాలు ఒక్కసారిగా అంతర్జాతీయ రాజకీయచరిత్రకు రా ష్ట్రాన్ని ముఖచిత్రంగా నిలిపాయి.ముఖ్యమంత్రిగా ఆయన ఓ రా ష్ట్రాన్ని ఎంతగా అభివృద్ధి చేయాలో అంతగా అభివృద్ధి చేసారు.ఆయన పరిపాలనా విధానాలు, సంస్కరణలు పట్ల అనేకమంది విభేదించవచ్చు కాని మొక్కవోని ఆయన ధైర్యసాహసాలను ఎవ్వరు అభినందించకుండా ఉండలేరు.ఆయన తన కలల సాకారంగా హైదారాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దారు.అయితే ఆయన అనుసరించిన సిద్ధాంతాలు, విధానాలు, కార్యదక్షత మీద చెక్కుచెదరని నమ్మకం చూపిన జపం వరుసగా 2004-2009,2009-14లో ఆయనను ప్రతిపక్షనేతగానే పరిమితం చేసారు. ఈ కాలంలోనే చంద్రబాబు గుండెధైర్యం, అధికారం లేకున్నా ఆయననాయకత్వ సమర్ధత వెల్లడయ్యింది. రాష్ట్ర విభజనకు ఆయన అంగీకరిస్తునే కొన్ని నూతన అంశాలను తెరమీదకు తీసుకుని వచ్చారు.వాటిని నిర్భయంగా ప్రజలకు వివరించారు. రాజధాని లేకుండా అడ్డగోలుగా విభజింపబడిన రాష్ట్రానికి చంద్రబాబే దిక్కనే అభిప్రాయం కలిగించారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా తెలంగాణాలేని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించారు.ఓ అంతర్జాతీయ రాజధానిగా అమరావతి (విజయవాడ)ను నిర్మించటానికి ఆయన ధైర్యంగా అడుగులు వేసారు.అమరావతి రాజధాని ఏ దిశలో ఉంటుందనే ఆకాంక్షను కలిగించారు. పాలనలో కొత్తపుంతలు వేసారు.అయితే 2019లో ఆయన ప్రతిపక్షంలో కూర్చోవలసి వచ్చింది.2019 నుంచి 2024 వరకు ఆయన రాజకీయంగా ఎన్నో ఇబ్బందులు, పార్టీ శ్రేణులు బలపడకుండా ప్రత్యర్థి పక్షాల అడ్డంకులను ఎదుర్కొన్నారు. అమరావతి రాజధానితో పాటు మరో రెండు రాజధానులను ఏర్పాటు చేస్తామని జగన్ ప్రభుత్వం ప్రకటించింది.సంక్షేమ పథకాలతో ప్రజల మధ్యకు వెళ్ళింది,ఈ క్రమంలో చంద్రబాబుపై అనేక ఆరోపణలు,అభియోగాలు,శాసనసభలో అవమానాలకు గురిచేసింది. చివరికి సభలో ఆయన కుటుంబసభ్యులను అవమాన పర్చింది.అంతటి రాజకీయమేరునగదీరుడు కంట తడిపెట్టాల్సి వచ్చింది. తాను పాలు పోసిన వాళ్ళే విషం కక్కితే భరించారు. చివరికి ఇక తాను శాసనసభకు రానని ప్రతిజ్ఞ చేసారు.

# తిరుమల సమాచారం

## ఏడుకొండల్లో భక్తి సాగరంలో అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** లోక కల్యాణం కోసం కలియుగవైకుంఠం తిరుమల లోని నాదనీరాజనం వేదికపై మంగళవారం ఉదయం అయోధ్యకాండ అఖండపారాయణం భక్తుల్లో భక్తిభావం పెంపొందించింది. ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు అయోధ్యకాండలోని 40వ సర్గ నుంచి 44వ సర్గ వరకు ఉన్న మొత్తం 159 శ్లోకాలను వేదపండితులు నిరంతరాయంగా పారాయణం చేశారు. యోగవాశిష్టంలోని ,ధన్వంతరి మహామంత్రంలోని 25శ్లోకాలు పారాయణం చేపట్టారు.
మనపూర్వీకులు మనకు అందించిన దివ్యశక్తి మంత్రోచ్చరణ అని ,కొన్ని వందల సంవత్సరాలుగా మానవులు రామాయణం విన్న, పారాయణం చేయడం వల్ల బాధలు తొలగి సుఖసంతోషాలతో ఉన్నట్లు పురాణాల ద్వారా నిరూపితమైందన్నారు.

## నేటి రాత్రి తిరుమలకు చంద్రబాబు

### - కుటుంబంతో కలసి రేపు ఉదయం వెంకన్న దర్శనం

**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేటి ఉదయం ప్రమాణస్వీకారం చేపట్టనున్న తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు బుధవారం రాత్రికి తిరుమలకు వస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ముఖ్యమంత్రి హోదాలో నాల్గవసారి ఇష్టదైవమ్ దర్శనానికి రానుండ టంతో తిరుమల తిరుపతి దేవస్థానమ్,తిరుపతి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. బుధవారం రాత్రి 7.45గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని రోడ్డుమార్గంలో 9గంటలకు తిరుమలలోని గాయత్రినిలయం అతిధిగృహం చేరుకుంటారు. చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి, నారా దేవాన్ష్, బాలకృష్ణ, వసుంధర కుటుంబసభ్యులు నేటిరాత్రికి తిరుమలలోనే బసచేస్తారు. గురువారం (రేపు)ఉదయం అతిదిగృహం నుండి 7.30గంటలకు వెంకన్న ఆలయంలోనికి వస్తారు. మహద్వారం నుండి



ఆలయ అధికారులతో కలసి చంద్రబాబు కుటుంబం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకొంటారు. తిరిగి అతిదిగృహం చేరుకుని అల్పాహారం స్వీకరించిన తరువాత ఉదయం 9గంటలకు తిరుమలనుండి బయలు దేరి ఉండవల్లికి వెళతారు. ముఖ్య మంత్రిగా నేడు నాల్గవసారి ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమలకు వస్తుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

## ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి పనిచేయాలి

### - శ్రీవారిని దర్శించుకున్న మాజీమంత్రి డొక్కామాణిక్యవరప్రసాద్



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లలో మద్యం భారీ కుంభకోణం జరిగిందని, దీనిపై సిబిఐ విచారణ చేపట్టాలని మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో మద్యం కుంభకోణంలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి సిసోడియా అక్రమాలకంటే ఏపిలో భారీ కుంభకోణం జరిగిందన్నారు. దీనిపై కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టాలన్నారు.
రాష్ట్రంలో నూత నంగా కొలువుదీరుతున్న కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష మేరకు పాలన సాగించాలని, ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని కోరారు. మంగళవారం ఉదయం ఆయన అను చరులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అమెరికా నాసా ఎన్ఎస్ఎస్ఐఎస్‌డిసి కాన్ఫరెన్స్-2024లో శ్రీచైతన్య స్కూల్ విజయకేతనం

**హైదరాబాద్, జూన్ 11, ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయిలో అమెరికా నాసా వారి అధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ నిర్వహించిన ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కి ప్రపంచం నలుమూలల నుంచి సుమారు 30 దేశాలకు చెందిన అనేక మందలమంది విద్యార్థులు హాజరవగా వారిలో 167 మంది శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులే



ఉన్నారని శ్రీచైతన్య స్కూల్ అకడమిక్ డైరక్టర్ సుష్మ తెలిపారు. ప్రపంచంలో ఏ ఇతర విద్యాసంస్థ నుంచి ఇంత ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఈ కాన్ఫరెన్స్‌కి ఎంపిక కాలేదు. ఇటీవల అమెరికా నాసా వారి అధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ నిర్వహించిన స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్టలో ఒక్క భారతదేశం నుంచే 28000 మంది విద్యార్థులు పాల్గొనగా ఒక్క శ్రీచైతన్య మాత్రమే అంతర్జాతీయ స్థాయిలో 639 మంది విద్యార్థుల భాగస్వామ్యంతో 62 విన్నింగ్ ప్రాజెక్టులు గెలుచుకొని వరుసగా 11వ సారి వరల్డ్ నంబర్1గా వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ 62 విన్నింగ్ ప్రాజెక్టులలో వరల్డ్ ఫస్ట్ ప్రైజ్ 7 ప్రాజెక్టులు, సెకండ్ ప్రైజ్ 11 ప్రాజెక్టులు, థర్డ్ ప్రైజ్ 15 ప్రాజెక్టులు మరియు 29 ప్రాజెక్టులు హానరబుల్ మెన్షన్స్ సాధించాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్ మరియు విద్యార్థుల అభినందన సభలో సుష్మ మాట్లాడారు.
శ్రీచైతన్య స్కూల్ నుంచి తెలుగు రాష్ట్రాలకు చెందిన 35 మంది విద్యార్థులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. తెలంగాణ ఒడిశా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి శ్రీచైతన్య స్కూల్ నుంచి తప్ప ఏ ఇతర పాఠశాల, సంస్థ ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌లో ఒక్క విద్యార్థి కూడా పాల్గొనలేదు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆర్టిస్టిక్ మెరిట్ కేటగిరీలో 500 డాలర్ల బహుమతి అందుకున్న ప్రపంచంలోని ఏకైక విద్యార్థి శ్రీచైతన్య విద్యార్థే. ఈ కాన్ఫరెన్స్‌లో లిటరరీ మెరిట్ కేటగిరీలో 500 డాలర్ల బహుమతి అందుకున్న ప్రపంచంలోని ఏకైక సంస్థ శ్రీచైతన్యనే.. శ్రీచైతన్య స్కూల్ గ్రూప్ మాత్రమే 13 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా అమెరికా వారి నాసా-ఎన్ఎస్ఎస్-ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కి హాజరవుతూ ఒక సరికొత్త రికార్డును సృష్టించింది. భారతదేశంలో లేదా ప్రపంచంలోనిమరే ఇతర విద్యాసంస్థ ఈ ఘనత సాధించలేదు. కాన్ఫరెన్స్ జరిగిన రోజులలో మా స్కూల్ విద్యార్థులు ప్రసిద్ధ నాసా వ్యోమగాములు, జోస్ ఎం హెర్నాండెజ్, బ్రెన్ వెర్‌స్టేజ్, కాన్సెప్చువల్ డిజైనర్, స్పాసెహాబస్ డాట్‌కామ్‌లను కలుసుకున్నారు. మరియు వారితో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. శ్రీచైతన్య బృందం గ్రిఫిత్స్, అబ్జర్వేటరీ, కాలిఫోర్నియా సైన్స్ సెంటర్ మరియు యాపిల్ పార్క్, శాన్ ఫ్రాన్సికోలోని సిలికాన్ వ్యాలీలోని ఐబీఎం మ్యూజియంను సందర్శించి స్టెమ్ వర్క్‌షాప్‌కు హాజరై, అనేక ఇంజనీరింగ్ నైపుణ్యాలు మరియు అధునాతన సాంకేతిక పోకడల గురించి సమాచారాన్ని తెలుసుకున్నారు. పర్యటనలో విద్యార్థుల బృందం అమెరికా గురించి అపారమైన జ్ఞానాన్ని మరియు ఆ దేశం యొక్క సాంకేతిక, సామాజిక మరియు ఆర్థిక పురోగతి గురించి తెలుసుకున్నారు. తమ కోసం ఇంత మంది ఎడ్యుకేషనల్ టూర్‌ను ఏర్పాటు చేసినందుకు శ్రీచైతన్య యాజమాన్యానికి విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమెరికాలోని లాస్ ఏంజెల్స్, సీఏలో జరిగిన ఐఎస్‌డీసీ కాన్ఫరెన్స్‌కి హాజరైన విజేతలైన విద్యార్థులందరినీ వారి తల్లిదండ్రులు బోధన మరియు బోధనేతర సిబ్బందిని డైరక్టర్ సీమ అభినందించారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు సిద్ధం, చంద్రబాబు రెండో సంతకం దానిపైనే..

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలను భయకంపితులను చేసిన ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022) రద్దు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.యాజమాన్య హక్కు వివాదాన్న పరిష్కరించేందుకు నీతీఆయోగ్ నమూనా టైటిలింగ్ చట్టం ద్వారా మూడు అంచెల వ్యవస్థను సిఫార్సు చేసింది. ఏపీ భూ యాజమాన్య హక్కు చట్టం ద్వారా ఈ వ్యవహారాన్ని రెండు అంచెలకే పరిమితం చేశారు. న్యాయశాస్త్ర పరిజ్ఞానం లేని అధికారల చేతుల్లో భూ యాజమాన్య హక్కులను నిర్ణయించే అధికారాన్ని వైకాపా ప్రభుత్వం కట్టబెట్టడం చర్చనీయాంశమైంది. భూ హక్కులను అధికారులు నిర్ణయించలేరని, న్యాయస్థానాలు మాత్రమే ఈ విషయాన్ని పరిష్కరించగలవని సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టులు ఇచ్చిన తీర్పులను ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు రాష్ట్ర వ్యాప్తంగా నెలల తరబడి కోర్టు విధులను బహిష్కరించినా ప్రభుత్వం స్పందించలేదు. బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు రెండో సంతకాన్ని భూ హక్కు చట్టం రద్దు దస్త్రంపైనే పెట్టనున్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు రెవెన్యూశాఖ నుంచి ప్రభుత్వానికి అందాయి. దీనిని న్యాయశాఖ వద్దకు పంపబోతున్నారు. ముఖ్యమంత్రి పదవీ బాధ్యతల అనంతరం చంద్రబాబు ఈ దస్త్రంపై సంతకం చేసిన తర్వాత చట్టం రద్దుకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలుపుతుంది. ఆ తర్వాత జరిగే రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో టైటిలింగ్ చట్టం ఉపసంహారణ బిల్లు ప్రవేశపెడతారు.గత ప్రభుత్వం రూపొందించిన టైటిలింగ్ చట్టంలో పేర్కొన్న నిబంధనలు ప్రజల స్థిరాస్తుల భద్రతను ప్రశ్నార్థకం చేశాయి. సొంత స్థిరాస్తులపై చట్టబద్ధ హక్కులను నిర్ణయించే అధికారాన్ని అధికారులకు అప్పగించి, యాజమాన్య హక్కుల కల్పన బాధ్యతల నుంచి సివిల్ కోర్టులను వైకాపా ప్రభుత్వం తప్పించడం దుమారాన్ని రేపింది. వైకాపా ప్రభుత్వం 2023 అక్టోబర్ 31 నుంచి ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ జీవో జారీచేయడం భూ యాజమానులకు ఆందోళన కలిగించింది. అలాగే..చట్టంలోనే సెక్షన్ - 28కి అనుగుణంగా ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేస్తూ దానికి ఛైర్‌పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ గతేడాది ప్రభుత్వం జీవో జారీచేసింది.

## పవన్ మద్దతు ఎప్పుడూ మర్చిపోను: చంద్రబాబు

**అమరావతి, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమ కేసులతో నన్ను జైల్లో పెట్టినపుడు పవన్‌కళ్యాణ్ ఇచ్చిన మద్దతును ఎపుడూ మర్చిపోనని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. నేను రాజమండ్రి జైల్లో ఉన్నపుడు నన్ను పరామర్శించారని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని గతంలో చెప్పినప్పటికీ జైల్లో నన్ను కలిసిన అనంతరం పొత్తు ప్రకటించారని చంద్రబాబు గుర్తుచేశారు. మూడు పార్టీలు కలిసి పోటీ చేసేందుకు చొరవ తీసుకున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ధర్మవరంలో పర్యటించిన అమిత్‌షా వైఎస్సార్సీ ప్రభుత్వ అవినీతిని ఎండగట్టటంతో పాటు ఎపికి ఏం అవసరమో చెప్పారని అన్నారు. దీంతో ప్రజల్లో ఒక ఆలోచన మొదలైందని, 'కూటమి' పై నమ్మకం పెరిగిందని అన్నారు. చిలకలూరిపేట, రాజమండ్రి, అనకాపల్లి, రాజంపేట సభలతోపాటు విజయవాడ రోడ్‌షోలో మోడీ పాల్గొన్నారని అన్నారు. ఈ సభలు, రోడ్‌షోలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన వచ్చిందన్నారు. కూటమి నేతలు, కార్యకర్తలు ఈ ఎన్నికల్లో కష్టపడ్డ విధానం ఎపుడూ చూడలేదన్నారు. ప్రతి ఒక్కరూ మనసుపెట్టి పనిచేశారని చంద్రబాబు అన్నారు. మీ సహకారంతోనే 4వసారి సిఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నానని అన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడదామని అన్నారు.

## రాష్ట్ర రాజకీయాల్లో పట్టువదలని విక్రమార్కుడు పవనుడు

### - ఉపముఖ్యమంత్రిగా పవన్ నేడు ప్రమాణ స్వీకారం



**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయాల్లో పట్టువదలిని విక్రమార్కునిగా నిలిచిన ఘనడు పవన్ కల్యాణ్,రాజకీయాల్లో ఎదగడానికి ఆయనకు 15ఏళ్ళకు పై కాలమే పట్టింది.ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన దాదాపు 10ఏళ్ళు ఎన్నికల రంగానికి పవన్ కల్యాణ్ దూరంగానే ఉన్నారు.2008లో పవన్ కల్యాణ్ అన్న ఈ తరం మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పెట్టారు.ఆ పార్టీలో యువరాజ్యం విభాగానికి పవన్ అధ్యక్షుడు,2009 ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు.అయినప్పటికి సంచలనంగా నిలిచారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిపై ఘాటైన విమర్శలు చేసి వార్తల్లో కీలకంగా నిలిచారు.ప్రజారాజ్యపార్టీ ఆ ఎన్నికల్లో 18 సీట్లు సాధించింది.అయితే అనంతర కాలంలో ఆ పార్టీ కాంగ్రెస్‌లో విలీనమైంది.చిరంజీవి కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.కారణాలు ఐమైనా పవన్ కల్యాణ్ రాజకీయాలకు దూరంగా కొంత కాలం మౌనంగా ఉన్నారు.తన చిరంజీవికి ముఖ్యమంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీకి పిలిపించి.చివరికి జైరాంరమేష్ అడ్డుపడటంతో వెనక్కి తిప్పి పంపింది.అది కాక సమైఖ్యాంధ్రను విడదీసిందనే ఆవేశంతో పవన్ కల్యాణ్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. 2014లో జనసేన రాజకీయ పార్టీని స్థాపించి, వార్తల్లో నిలిచిన ఆయన ఏపీలో టీడీపీ, బిజెపీ కూటమికి మద్దతుగా నిలిచాడు. 2014 నుంచి 2019 నడుమ ఆయన రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగానే వ్యవహరించారు. ఒక పక్క సినిమాల్లో నటిస్తునే తన జనసేన సమాజ్ పార్టీ, సీపీఐ.సీపీఎం పార్టీలతో కలిసి ఆయన పోటీ చేసారు. దాదా పు 160 సీట్లు కు ఆ ఎన్నిక ల్లో ఆయన ఆ ధ్వర్యంలో కూ టమి పోటీ చేసినా, ఒక్క రాజోలు ఆ యన పార్టీ గెలి చింది. ఆయన గాజు వాక, భీమవరంలో పోటీ చేసి ఓడిపోయారు. అధికార పార్టీ నుంచి ఆయన అనంతర కాలంలో అనేక అభియోగాలు, ఆరోవణలు, వెక్కిరింతలు ఎదుర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అధికారంలో ఉన్న వైకాంగ్రెస్ పార్టీని ఓడించి తీరతామని బీష్మ ప్రతిజ్ఞ చేసారు పార్టీని అధఃపాతాళానికి తొక్కివేస్తామని ప్రకటించారు.. ఇందుకోసం ఆయన ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా టీడీపీతో కలిసి పోటీ చేస్తామని నిర్ణయించారు. బీజెపీతోను జట్టుకట్టారు. పరస్పర విరుద్ధ భావాలున్న టీడీపీ, బిజెపీల మధ్య సఖ్యతను కుదిరించారు. సర్దుబాటులో 75సీట్లు ఆశించినా, బిజెపితో పొత్తు నిలవాలంటే కొన్ని త్యాగాలు తప్పవని భావించారు.

## 'స్టేట్‌ఫస్ట్' నినాదంతో ముందుకు వెళదాం: చంద్రబాబు

**అమరావతి, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం దాడులు చేసి బాధితులపైనే కేసులు పెట్టిందని, ఏ ఒక్కరి ఆత్మగౌరవానికి మన ప్రభుత్వంలో భంగం కలగలేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అన్నారు. మంగళవారం 'కూటమి' శాసనభా పక్ష నేతల సమావేశంలో నాయకుడిగా ఎన్నికైన అనంతరం చంద్రబాబు మాట్లాడారు. కేంద్రంలో రాష్ట్రానికి సముచిత గౌరవం దక్కిందన్నారు. రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మకు మంత్రి పదవులు వచ్చాయన్నారు. సాధారణ వ్యక్తులకు కూడా బిజెపి ఎంపి టిక్కెట్లు ఇచ్చిందన్నారు. టిడిపి-జనసేన కూడా అదే పంథాలో ఉన్నాయని తెలిపారు. పదేళ్ల మోడీ పాలన దేశ ప్రతిష్టను పెంచిందని చెప్పారు. ప్రపంచంలోనే భారతీయులకు గుర్తింపు వచ్చిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. గతంలో 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 5వ స్థానానికి వచ్చిందన్నారు. ఎన్డీయే 3.0 ప్రభుత్వంలో 3వ ఆర్థిక అతిపెద్ద దేశంగా భారత్ అవతరించబోతుందని అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ మోడీ కల..మనందరి కల 'వికసిత్ ఏపి' అనే లక్ష్యంతో ముందుకు వెళదామని అన్నారు. పేదరికం లేని దేశం, రాష్ట్రంగా మారాలన్నారు.

## దుర్గమ్మ సేవలో ప్రముఖులు

**ఇంద్రకీలాద్రి, జూన్ 11, ప్రభాత'వార్త'** దుర్గమ్మను మంగళవారం తమిళనాడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పనీర్ సెల్వం దర్శించుకున్నారు. అలాగే ద్విసహస్రావధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ కుటుంబసభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

